# అత్తగారిలా వుంటే?

'ప్రభ'




ఆశ అనేది లేకపోతే మనిషి బ్రతకలేడు. మనిషి మనుగడమీద ఆశ చాల ప్రభావాన్ని చూపుతుంది. నిన్న జరిగిపోయిన దానిగురించికంటె రేపు జరుగబోయే దానిమీదే ఎక్కువ ఆశను లోభాన్ని పెంచుకుంటాడు సగటు మనిషి.

పెళ్ళయిన రెండేళ్ళకే సౌభాగ్యాన్ని చెరవుకుని గాలిలో దీపంలా నిరాధారంగా మిగిలిపోయిన అన్నపూర్ణలో తిరిగి జీవి తేచ్చను, ఆశను చిగురింప జేసినవాడు మూణ్ణెల్లన్నా నిండని ఓ పసికాయ. ఆ పసికాయే ఆమె ఆరవ ప్రాణంగా మిగిలిపోయాడీ ప్రపంచంలో ఆమెకి తోడుగా.

నేను ఎవరికోసం, ఎందుకు బ్రతకాలి? రోజూ ఎంతోమంది శివసాన్నిధ్యంలో చేరతారు కాని నావంటి విశ్రయకి నిర్భాగ్యురాలికి మాత్రం చావు రానివ్వడు ఆ భగవంతుడు, అని విరక్తితో కుమిలిపోతుంటె 'నేనులేనా అమ్మా! నా కోసం బతకవూ? నాన్నలేక నీవూ లేకపోతే నే నేమైపోతాను' అన్నట్లు ఒడిలోవున్న బిడ్డ కెవ్వుమనేవాడు. వాడి ఏడ్పు వింటూనే ఆమెలో మాతృత్వం మేల్కొనేది.

చప్పున వాణ్ణి గుండెల కత్తుకుంటూ 'ఎవరూ లేకపోవడమేం? నాకు నీవు లేవూ కోటివేల నిధుల నిక్షేపానివి ... నీకోసమైనా బతుకులో ఆశ పెంచుకుంటానురా బుజ్జీ, నిన్ను పెంచి నీ నీడలో సేద తీర్చుకుంటానురా నేను' అనుకునేది ఉద్వేగంగా.

ఆమె తలెత్తి చూరులోకి చూసేది తీక్షణంగా. ఆచూరులో గడ్డితో పొందిగ్గా నిర్మించుకున్న భవనంలోంచి పిచికమ్మ కిచకిచమని వినిపించేది దర్పంగా. 'నేను చూసావా ఎలా పోషించుకుంటున్నానో నా కూనల్ని నీవేమిటి అలా బెంబేలు పడిపోతావు' అని ఎద్దేవా చేసినట్లు వూహించుకొని 'ఒక్కొక్క గింజే ఏరుకుని తినే ఆ అల్ప ప్రాణికన్న తీసిపోయానా నేను శక్తి, యుక్తి, పట్టుదల పుష్కలంగా వున్న స్త్రీ జాతికి వారసురాలనైన నేను బతకడానికి ఎందుకు భయపడాలి? నా కొడుకుని ప్రయోజకుడిగా తీర్చిదిద్ది వాడో యింటివాడయ్యాకే ఈ ప్రాణికి విముక్తి' అనుకుందామె దృఢనిశ్చయంతో.

అన్నపూర్ణ అత్తగారికి వెనకాల సిరిపాసులేమి లేవు. అబ్బాయి అందచందాలు చదువు, ఉద్యోగం చూసి మోజుపడి అన్నపూర్ణనిచ్చి చేసాడు తండ్రి. విధి వక్రించింది, రాయిలాంటి మనిషి. అకస్మాత్తుగా మృత్యువాత పడ్డాడు. అన్నపూర్ణకి వెనకాదరవు లేక తిరిగి పుట్టింటి ఆశ్రయంలోకే వచ్చేసింది. అత్తగారు కూతురుదగ్గరకెళ్ళిపోయింది గడిచేదారి లేక. ముగ్గురన్నయ్యలున్నారు నాకేంలోటు, తోడబుట్టినదాన్ని ఆదుకోకపోతారా అనుకున్న అన్నపూర్ణ అభిప్రాయం తప్పని ఆ తర్వాత సంఘటనలే బోధించాయి.

అన్నలు ముగ్గురూ వేరపడిపోయి చాన్నాళ్ళయ్యింది. అన్నపూర్ణ వచ్చిన కొత్తలో 'దానికేం లోటు మేము లేమూ' అని డంబాలు పలికిన అన్నలే తెగించి 'మా యింట్లో వుండమ్మా' అని ఒక్కళ్ళూ అనలేదు పైగా వదినలు 'ఆ పని సాయం చేయలేదు, ఈ పని సాయం చేయలేదు' అని ఎత్తిపొడుస్తుండేవాళ్ళు చాటు మాటుగా.

వాళ్ళ ఆదరణ కరువైనా ఈ కఠినోక్తులు మాత్రం భరించలేకపోయిన అన్నపూర్ణ వో రోజు కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ 'అక్కడకే వెళ్ళిపోతానమ్మా' అంది తల్లితో.

'వెళ్ళిపోతావా! ఎక్కడికే? అక్కడేం వుందని వెళ్తావు?' అదిరిపడి చూసిన తల్లి కోపంగా విదలించింది.

'తింటానికి లేకపోయినా ఆత్మగౌరవం వుంటుంది లేమ్మా, అది పోగొట్టుకుంటూ ఇక్కడ పడివుండేకన్న ఒక పూట పస్తున్నా అక్కడే వుండటం మంచిదని' నసుగుతూ చెప్పిందామాట. భర్త వున్నప్పుడే తనని అభిమానంగా చూడలేని అత్తగారిప్పుడు తనని ఎంత ఆదరణగా చూస్తుందో అని మనసులో వో మూల శంకిస్తూనే వుంది. అత్తగారి భయంకర స్వభావం తల్చుకుంటె అన్నపూర్ణకి వంటిమీద తేళ్ళు జెర్రులు పాకినంత భయంగా వుంటుంది ఇప్పటికీ. తను వో కోడలికి అత్తగారిననే మాట నిద్రలో కూడా మర్చిపోలేనంత అహంకారి. ఆవిడ అత్తగారి దర్పంతో పెట్టిన పాట్లు ఆ అధికారం ఏ కోడళ్ళకూ వద్దు బాబూ అనుకునేది అప్పట్లో, అటువంటి అత్తగారి దగ్గరకే తిరిగి వెళ్ళాలంటె శరీరం కంపిస్తున్నది భయంతో. కాని, అడుగడుక్కీ చిన్నబోతూ అవమానింపబడుతూ వుండేకన్నా ఆ బతుకే ఎన్నో రెట్లు మెరుగ్గా అనిపిస్తున్నది.

కూతురి మొహంలో ఏం చదివిందో ఆ తల్లి 'నువ్వూరుకో ఎక్కడకూ వెళ్ళ వద్దు, మనిద్దరమూ దక్షిణంవేపు వసారాలో వుందాము' అంది దృఢంగా

'కూతురు వచ్చింది తల్లిని విడదీసింది' అని కోడళ్ళు నూటిపోటిగా అంటున్నా లెక్కలేనట్లు కూతురితో దక్షిణం వేపు వసారాలో వేరే పొయ్యి పెట్టించుకుంది అన్నపూర్ణ తల్లి. కొడుకులు పండిన పంటలో కొంత యిచ్చేవారు తల్లికి. అప్పడాలు వత్తి, విస్తళ్ళు కుట్టి, పై ఖర్చులకు పొదుపుచేసేది అన్నపూర్ణ. అన్నపూర్ణకు ఆశలన్నీ ఆ కొడుకు మీదే. వాణ్ణి పెంచి ప్రయోజకుడిగా చేసి వాడో యింటివాడై పెళ్ళాం బిడ్డలతో కలకల్లాడుతుంటె చూసి ఆనందించడమే నా ఆశయం. తల్లిగా నా కర్తవ్యాన్ని నెరవేర్చేలా నాకు సహాయపడు భగవంతుడా అనుకునేది — నిశ్శబ్ద నిశీథిలో గతాన్ని నెమరువేసుకుంటూ భవిష్యత్తులోకి ఆశగా తొంగిచూస్తూ.

రోజులు గడుస్తున్నాయి. బోసినవ్వులతో మూగసైగలతో తల్లి ఆనందానుభూతులకు దోహదకారైన పసివాడు తప్పటడుగుల్లోకి చిలకపలుకుల్లోకి ఎదిగివచ్చి తల్లి మనసుకి మరింత సంతోషాన్ని చేకూరుస్తున్నాడు. నడుస్తూ నడుస్తూ బోర్లపడిపోతాడు, నీళ్ళబిందెలు దొర్లించేసి పక్కున నవ్వుతాడు, వాడు ఏదో ఒక అల్లరి చేస్తూనే వుంటాడు. వాడు చేసే అల్లరితో ఒక్కోసారి అన్నపూర్ణకు మహా విసుగుపుట్టేది. కోపం పట్టలేక చెళ్ళున ఒక్కటేసేది. వాడు బిత్తరపోయి చూసి అంతలోనే గుక్కపట్టి తల్లిని వాటేసుకునేవాడు. వాడు ఏడుస్తుంటె అన్నపూర్ణలోని మాతృహృదయం తల్లడిల్లిపోయేది పాపిష్టిదాన్ని ఎలాకొట్టానో? నా చేతులు విరిగిపోను నా బాబుకదూ, నా బంగారుకొండ, ఇంకెప్పుడూ కొట్టను గాక కొట్టను, అనుకునేది, పొంగిపొరలే వాత్సల్యంతో వాణ్ణి ముద్దు చేస్తూ. అంత ఏడుపూ ఏమయ్యేదో కిలకిలా నవ్వేసేవాడు.

వాడు పెరిగి ఇంటిని వో కొలిక్కి తెచ్చేదే కాకుండా ఆ యిరుగు పొరుగు ఇళ్ళన్నీ చక్కేసి వచ్చేవాడు. వాడి అల్లరి చేష్టలు తనకి ముద్దుగాని ఇంకొకళ్ళకి ముద్దేలా అవుతుంది, అందుకే వాడుచేసే అల్లరి అన్నపూర్ణ ప్రాణానికి వో సమస్య అయ్యి కూర్చుంది. వాడు అల్లరిచేస్తే మందలిస్తుంది. కోపం పట్టలేక ఒకటి వేస్తుంది కాని ఎవరన్నా వాణ్ణి అదిలించినట్లు గాని కొట్టినట్లు గాని చూపిందా అన్నపూర్ణ భరించలేకపోయేది. 'ఎంతలా కొట్టేశారో? వాళ్ళకి పిల్లల ముద్దు ముచ్చట్లు తెలిస్తేకదూ' అని బాధపడిపోయేది

వాడు తన కన్ను కప్పి బైటికెళ్తే చాలు ఆ తల్లి ప్రాణం తల్లడిల్లిపోయేది. 'వాడు అల్లరి చేస్తున్నాడేమొ వాణ్ణి బాదుతున్నారేమో' అని అసలు వాడి అల్లరికి జడిసే ఎక్కడికీ వెళ్ళేది కాదు. వో వేళ వెళ్ళినా కళ్ళన్నీ వాడిమీదే, 'నాకు మిగిలిందే వీడు, వీడు లేకపోతే నేనూ లేను' అనుకుంటుండేకూడా. ఎప్పుడన్నా కొడుక్కి

జ్వరం వచ్చి మంచం ఎక్కితే 'ఆ పాపిష్టి జ్వరం నా కైనా వచ్చిందికాదు పసివెధవని పట్టి పీడిస్తున్నది' అని వ్యగ్రురాలయ్యేది. తిండిలో అయినా మొదట కొడుకు పొట్ట ఆలోచించే తన విషయం చూసుకునేది 'నేను తినేస్తే వాడికి చాలదేమో. ఈ కాస్త వాడికే వుంచుతాను' అనుకునేది.

ఒకసారి బంధువుల యింటికి వెళ్ల వలసి వచ్చింది. పొరుగూళ్లో కొడుకు ఏం ఆగడాలు చేస్తాడో అని, కొడుకుని తల్లి కప్పజెప్పి వెళ్లింది కాని ఆమె దృష్టంతా యింటిమీదే వుండిపోయింది. 'ఏం అల్లరి చేస్తున్నాడో అమ్మని ఎన్ని ముప్పతిప్పలు పెడుతున్నాడో? అమ్మ కన్నుగప్పి వీధిలోకి వెళ్తాడేమో అమ్మ చూస్తుందో లేదో? కొంపదీసి దేనికింద యినా పడడు కదా—అమ్మ వాడికింకా అన్నం పెట్టిందో లేదో! వాడి ఆకలే వాడికి తెలియదు. కడుపునిండా తిన్నాడో లేదో' ఇలా పరిపరి విధాల పోయే ఆలోచ నలతో పరితపిస్తూ ఆందోళనగా తిరిగింది. మనసక్కడ నిలుడగా వుండలేక వెంటనే బైలుదేరిన చోటికి వచ్చేసింది.

ఇలా అడుగడుక్కీ ఆందోళన, ఆరాటం పడుతూ కొడుకుని పెంచుకొస్తున్నది అన్నపూర్ణ. కొడుకు వయసు పెరిగే కొలదీ ఆమె భయాలు మరోలా వుండేవి. చిన్నప్పటిలా అల్లరిచేసి ఇంటిమీదకు ఏం గొడవలు తెస్తాడో అనే భయసందేహాలకు, పరుగెత్తి చెట్లెక్కించి పడి, కాలో,

# అత్తగారిలా వుంటే

చెయ్యో విరుచుకుంటాడనే ఆందోళనకి దూరమైనా వ్యక్తుడైన కొడుకు స్కూలు ఉద్యమాల్లో పాల్గొంటాడేమో, ఏ రాజ కీయ విష వలయాల్లో అయినా చిక్కు కుంటాడేమో, పార్టీల్లో చేరి ఏ అఘా యిత్యాలు చేసి తన కడుపులో చిచ్చు పెడ్తాడో అని లోలోపలే హడలిపోయేది. రాత్రిపూట కాస్త ఆలస్యంగా వస్తే చాలు సవాలక్ష ప్రశ్నలు వేసేది ఆలస్యా నికి కారణం చెప్పమంటూ. చప్పున వాణ్ణి వో యింటివాణ్ణి చేస్తేగాని ఈ తిరగడాలు తగ్గవు, నా మనసుకీ నిశ్చింత వుండదు, అనుకునేది ప్రయోజకుడైన కొడుకుని తనివిదీరా చూస్తూ.

బెల్లం చుట్టూ చీమలు చేరినట్లు పెళ్లికెదిగిన కొడుకున్న తల్లిచుట్టూ చాలమంది చుట్టాలు చేరి యోగక్షేమాలు విచారిస్తుంటారు. పనిలో పనిగా 'ఏవమ్మో వదినా, నీ కొడుక్కి పెళ్లిచేయాలను కోవడం లేదా? అబ్బాయి పెళ్లికెదిగి కూర్చున్నాడు; చూస్తున్నావా మరి సంబం ధాలు? మా కింతలో పప్పన్నం పెట్టవా' అని అతి లౌక్యంగా అడిగి సమాధానం రాబట్టుకుంటారు. వీలైతే అబ్బాయిని తమ పిల్లకే ఖాయం చేసుకోవచ్చు అనే పేరాశతో.


ఇదివరకంతా మొహం చాటేసిన బంధు వులే ఇప్పుడు అన్నపూర్ణని వెతుక్కుంటూ వచ్చి పరామర్శిస్తున్నారు. 'ఆడదానివంటే నువ్వేనమ్మా. భర్త పోయినా జంక కుండా నీ కొడుకుని పెంచి పెద్ద చేసావు. అదే మరో ఆడదైతే బెంబేలు పడిపోయేదే సుమా. అంత చిన్నప్పుడే భర్త పోవడం, కాళ్లకి సంకెళ్లుగా వో పసివాణ్ణి అప్పగించడం— నీ లాంటి కష్టజీవికి ఆ భగవంతుడే తోడు నిలుస్తా డమ్మా! చూడూ మనబ్బాయి చేసే ఉద్యోగం ఏవిటి అన్నావు? పర్మనెంటుదేనా లేక టెంపరరీ పోస్టా' అని అతి తెలివిగా ప్రశ్నిస్తున్నారు కూడా.

ఇదంతా తన మీద ప్రేమాభిమానాలు కావని, వాళ్లకి కావల్సింది తన కొడుకే అని సూక్ష్మంగా గ్రహించిన అన్నపూర్ణ వాళ్ల లౌక్యానికి నవ్వుకునేది. ఇన్నాళ్లు నేను తిన్నానో, ఉన్నానో అని అజన్నా పట్టించుకోలేని వీళ్లకి అమాంతంగా నామీది ఇంత ఆదరాభిమానాలు ఎలా కలిగా యబ్బా! అని విస్తుపోయేది ఒక్కోసారి.

'పిచ్చిదానా ఆ మాత్రం గ్రహించలేవ్రా? ఆడబిడ్డలు మరుదులు లేని సంసారం. ఉడవి కట్నం కానుకల దగ్గర ఆట్టే లొక్కించవని, వోవేళ అడిగినా ఆ ఆడ దాన్ని బుట్టలో పెట్టకపోతామా అనే దీమాతో నీ చుట్టూ తిరుగుతున్నారు తెలుసా' అని అంతరాత్మ హెచ్చరించింది.

'చేసుకునేది వాడు, వాడి కిష్టమైతే నా అభ్యంతరం ఏం వుంది' ఎవరైనా మాటిగ 'మా పిల్లని నీ కొడుక్కి చేసుకో రాదుటమ్మా' అని అడుగుతే పై సమా ధానం యిచ్చేది. వాళ్ల తృప్తికోసం వెళ్లి పిల్లని చూసి వచ్చేది. 'నీ కిష్టమైతే నాకూ యిష్టమే' అని కర్ర విరక్కుండా పాము చావకుండా వుండేలా సమాధానం చెప్పే కొడుకుని చూస్తే ఎంతైనా పొంగి పోయేది అన్నపూర్ణ. 'వీడు నా అదృష్టం కొలదీ నాకు లభించిన వరాల పంట. నా సౌభాగ్యాన్ని తుడిచి వేసినా తల్లిగా దైవం ప్రసాదించిన వరం వీడు, నా తర్వాతే తలిమ్మా విషయాలు అనుకుం టాడు, తల్లిని మనస్ఫూర్తిగా అభిమా నించే పుత్రుడు లభించడం నా పూర్వజన్మ సుకృతం అనుకునేది కొడుకువైపు గర్వంగా చూస్తూ.

'నీ యిష్టం అన్నంతలోనే ఎవరో ఒకర్ని



తెచ్చి కట్టేస్తా. అన్ని విధాల వాడికి నచ్చే పిల్లను, ఈడూ జోడు సరిపోయే కోడల్ని తెచ్చుకుంటాను గని' అతిశయంగా నవ్వుకునేది. ఆ నవ్వులో నా కొడుకు అందరి పిల్లలవంటివాడూ కాదు అనే ధీమా కనిపించేది.

ఆమె అనుకున్నట్టుగానే మంచి సంబంధము కుదిరింది. కొడుకూ అంగీకారం తెలిపాడు. ఓ శుభముహూర్తాన్న కొడుకు నెత్తిమీద అక్షింతలు పడి ఓ యింటివాడయ్యాడు. కాని ఆ క్షణంలో మాత్రం అన్నపూర్ణ చాల వ్యాకుల పడిపోయింది. అంతరంగంలో ఈ క్షణంనుంచి తన కొడుకు కొడుకు కాదని, కోడలికి మొగుడని వాడి యోగక్షేమాలన్నీ ఆ కోడలు పిల్లే చూసుకుంటుందేమొ, అనుకోగానే ఎవరో హృదయంమీద సమ్మెటతో అదిమినట్లు విల విల్లాడి పోయింది. 'ఛీ, నా బిడ్డ అటువంటివాడు కాదు రక్తం ధారబోసి పెంచుకొచ్చాను అమ్మ తర్వాతే భార్య అనుకుంటాడు, పూర్వంలాగానే నామీద అనురాగాభిమానాలు చూపిస్తాడు అనవసరంగా నేను కలతపడుతున్నాను గాని' అని మనసుకి సమాధానం చెప్పుకుందామె.

కోడల్ని నెలలోనే కాపురానికి తీసుకొచ్చింది. కొడుకు కోడలు ఇంట్లో ముచ్చటగా తిరుగుతుంటె మురిసిపోయేది కాని ఏదో వెలితి అస్పష్టంగా కనిపించేది అన్నపూర్ణకు. కొడుకు ఇదివరలా తన వెనకే తిరుగుతూ 'అమ్మా అన్నంపెట్టు ... అమ్మా బట్టలు తీసియ్యి, తలకి నూనె రాయమ్మా' అని తొందరపెట్టడం లేదు పైగా ప్రతిపనికి 'ఏయ్ రాజీ ఇలారా ? ఇది చేయ్'అని పనులు పురమాయించి చేయించుకుంటున్నాడు భార్యతో. కనీసం భోజనం వేళైనా నేను జ్ఞాపకం రానా ... నన్ను పిలవడా అని ఆతురతగా ఎదురుచూసే ఆ తల్లి మనసుకి అప్పుడూ నిరాశే ఎదురయ్యేది. కొడుకు కోడలు నవ్వుతూ పేలుతూ సరదాగా తిరగడం తనకి యిష్టమేగని కోడలురాకతో కొడుకింతగా మారిపోతాడని ఆమె అనుకోలేదు. అందుకే ఇంత బాధపడిపోతున్న దామె.

ఓ రోజు చాల పెందలాడే వచ్చాడు కొడుకు. కోడలు హడవిడిగా ముస్తాబవు

రంగుల రాట్నం

# స్కంకు




ఒకకథ చెప్తుంటారు. హాస్యానికే అనుకోండి. నలుగురు స్నేహితులు పోతూఉన్నారుట. ఒక గుహలోకి "స్కంకు" దూరిందిట. దాన్ని పట్టుకుందామని ఒక్కొక్క స్నేహితుడు లోపలికి పోయి "స్కంకు" వాసన భరించలేక బయటకు పరిగెత్తుకొని వస్తున్నారుట. ఆఖరివాడు లోపలికి పోయాక స్కంకే బయటకు వచ్చేసిందిట! నిజజీవితంలో దుర్గంధానికి స్కంకు ప్రసిద్ధి. అలాటి స్కంకు కూడా అతని వాసన భరించలేక పోయిందట.

అమెరికాలో ఉంటాయి స్కంకులు. మెఫిటిస్ అనేది ముఖ్యమైన జీనసు. పిల్లి సైజు. నల్లగా ఉంటుంది. వీపుమీద రెండు తెల్లని పొడవు చారలు, నుదుటిమీద నామంలాగా తెల్లని గీత ఉంటాయి. స్పయిస్‌లో గేల్ అనే దానిమీద గీతలకు బదులు వీపుమీద పెద్ద పెద్ద చుక్కలుంటాయి.

స్కంకులో పాయువు (ANUS)కు రెండు ప్రక్కలా రెండు గ్రంధులున్నాయి. వీటిలోంచి పసుపు పచ్చని ద్రవం స్రవిస్తుంది. దాని విడుదల స్కంకు ఇష్టంమీదనే ఆధారపడి ఉంటుంది. ప్రమాదం అనిపిస్తే స్కంకు తొణకదు, బెణకదు. దాని శరీరం మీద తెల్లని గీతల్ని ప్రదర్శిస్తుంది. కనబడలేదేమోనని పూర్తిగా ముందు కాళ్లమీద నిలబడి తన శరీర వర్ణాన్ని బాగా చూపిస్తుంది. అంటే 'నన్ను చేరొకు నీకే ప్రమాదం' అని హెచ్చరిక. తెలిసినవాడెవడైనా వెంటనే పరుగు తీస్తాడు. లేకపోతే 10—12 అడుగుల దూరం వరకు ఆ ద్రవాన్ని పిచికారీ కొడుతుంది. భరించరాని ఆ వాసన అరమైలు వరకు వ్యాపిస్తుంది. అవసరమైతే రెండు మూడు సార్లు సరిగా గురి చూసి కొడుతుంది. అమాత్రం ఈ మాత్రం తెలిసిన జంతువు దాని దరిదాపులకు పోదు, దీనితత్వం తెలిసి.

ఇంత జరిగినా స్కంకు ఉపయోగం లేకపోలేదు. మనిషితో బాటుగా ఉండడానికి వీటికి ఎంతో సరదా. మానవ నివాసాలకి దగ్గరగానే నివసిస్తాయి. దాని పిల్లలు చాల ముద్దుగా సరదాగా ఆడుకొంటాయి మనుష్యులతోటి. అయితే వాటి స్రావగంధులి సమూలంగా పెరికి వేయడం ముందు చెయ్యవలసిన పని. దాని "ఫర్" కూడా కొంత విలువయినదే. అందుకే వీటిని ప్రత్యేకంగా పెంచుతారు.

చలికాలంలో ఉత్తరాది ప్రాంతాల్లో చలిభరించలేక స్కంకులు కొన్ని కూడి హైబర్నేషన్ — అంటే 5, 6 నెలలపాటు సమాధిఅయి తిరిగి వసంతకాలంలో బయటకు వస్తాయి.

తున్నది. ఈ మధ్య వాళ్ళు తరుచూ ఎక్కడికో ఒక దగ్గరకు వెళ్తూనే వున్నారు. ప్రతిసారి అనుకునేది అన్నపూర్ణ మాటవరసకైనా కొడుకు 'నీవూ వస్తావేంటమ్మా' అని అంటాడేమో అని. 'కాని వాళ్ళ సరదాలేమిటో వాళ్ళకేగాని అమ్మ అనే నా ప్రాణి ఈ యింట్లో పడి వుందని వాడికెలా తెలుస్తుంది?' అనుకునేది. కొడుకూ కోడలు చెట్టపట్టాలేసుకుని వెళ్ళిపోతుంటె, 'ఇవ్వాళ కూడా ఏ సినిమాకో షికారుకో వెళ్తున్నారేమో' అనుకుంది కోపంతో అసహనంతో లోలోపలే మండిపోతూ. కొడుకు చెప్పుల్లో కాళ్ళెడుతూ 'మేము వచ్చేసరికి పొద్దుపోతుందేమొ మాకోసం చూడకుండా నువ్వు భోంచేసెయ్యమ్మా' అన్నాడు.

అడక్కూడదని తెలిసినా 'ఎక్కడికి ప్రయాణం' అంది ఉద్వేగాన్ని అణుచుకుంటూ.

'ఫ్రెండ్సు అంతా కలిసి సరదాగా ఎగ్జిబిషన్‌కి వెళ్తున్నారు వీలైతే అటు నుంచి సినిమాకి కూడా వెళ్తాము' నసుగుతూ అసలు సంగతి బైటపెట్టాడు కొడుకు.

'ఉహూఁ' దీర్ఘంగా నిట్టూర్చిందామె. స్వార్థపరుడైన ఈ కొడుకు గురించేనా తను అనునిత్యమూ తపించిపోయేది? తన కోర్కెలు సర్దాలు అన్నీ విస్మరించి సర్వస్వం నా బిడ్డే అనుకున్నది

# అత్తగారిలాపంటే

ఈ అనుభవాల కోసమేనా? ఈ మగపిల్లలింత త్వరగా ఎలా మారిపోగలరు ఏ అద్భుతశక్తి వాళ్ళనలా మారుస్తున్నదో? ఆలోచనలతో మెదడు వేడెక్కిపోతుంటె అలా ఎంతసేపు కూర్చుండిపోయిందో ఆమెకే తెలియదు.

'ఏమి టన్నపూర్ణత్తా అంత దీర్ఘాలోచనలో పడిపోయావు' అని ఎదిరింటి లీలావతమ్మ అడిగేసరికి త్రుళ్ళిపడి తిరిగి చూసిన ఆమె సమాధానంగా నవ్వి 'కూర్చో భోజనాలైపోయాయా' అంది మాట మళ్ళిస్తూ.

'అప్పుడేనా ఊరుమాట మణుగుతేనే గని మా యింట్లో భోజనాలు పూర్తి కావు. మా రాణిగారు (లీల తన అత్తగార్ని అలాగే చెప్తుంది) పురాణ కాలక్షేపానికి వెంచేస్తే యువరాజులుంగారు షికారు వెంచేసారు, వాళ్ళు వచ్చేవరకు యింటి కాపలా ఈ సేవకురాలిదే. నీకోడలు చాలా అదృష్టవంతురాలత్తా నీలాంటి అత్త దొరకాలంటె ఎన్ని పూజలుచేస్తే లభిస్తుందంటావు. నిన్నగాక మొన్న పెళ్ళయింది వాళ్ళని సరదాగా తిరిగిరమ్మని పంపిస్తావు యింటిని కాస్తూ కూర్చుంటావు మా అత్తగారైతే తిరగటాలు సరదాలు నావంతు అని వెళ్ళిపోతుంది దర్జాగ, మేము సర్దాగ ఎక్కడ కెళ్తామన్నా సాగనివ్వ


రావిడ, ఇదంతా నా దురదృష్టంలే' దిగులుగా నవ్వింది లీల.


'నేనా? మంచిదాన్నా, పొరపడుతున్నావు...' అనాలనుకున్న అన్నపూర్ణ ఆ మాటల్ని మింగేసింది మళ్ళీ ఇంతకు ముందేకదూ కొడుకూకోడలు తనని పిలవకుండా ఎక్కడికో వెళ్తున్నారని అసూయపడింది. నయం ఆమాట పైకే అనేసు లేదు ఈపిల్ల తనమీదకూడా దురభిప్రాయాన్ని పెంచుకునేది.

అత్తలందరూ ఒకే మూసలో పుట్టిన్లయితే ఈకోడళ్ళ గతేంగాను ... అని ఇంకా ఏమో ఏమో చెప్తూనేవుంది లీల.

అన్నపూర్ణకు తను తొలిగా కాపురానికి వెళ్ళిన రోజులు జ్ఞాపకం వచ్చాయి.

తన అత్తగారు ఇలాగే తన్ని ఎక్కడికీ వెళ్ళనిచ్చేది కాదు. కనీసం భర్తతో అయినా స్వేచ్ఛగా మాట్లాడనిచ్చేది కాదు. 'ఏవిటా వికవికలు? ఎవరన్నా వింటె నవ్విపోతారు' అని తీవ్రంగా మందలించేది. ఆవిడ ఎదురుగా భర్తతో మాట్లాడ్డానికికూడా వణికిపోయేది, మాతృవిధేయుడైన ఆ కొడుకూ తనతో ముభావంగా వుండేవాడు. భర్తతో కలిసి సరదాగా తిరగాలని బజారునుంచి పూలపొట్లం తెచ్చి తనని పూరిస్తూ ఆ పూలు తన కివ్వాలని, కొంటె మాటలతో చిలిపి చేష్టలతో తనని అలరించాలని ఇంకా ఎన్నో ఎన్నో వూహించుకునేది. అవన్నీ కలల్లాగానే మిగిలిపోయాయి. తనకి భర్తకి మధ్య నో పెద్ద అగాధంలా వుండేది తన అత్తగారు. ఆవిడంటె తన కెంతో అసహ్యం వేసేది. కోపం వచ్చేది దుఃఖం పెనవేసుకునేది కాని అసహాయురాలు మనసులో కోపాన్ని, కసిని దిగమింగుతూ ఆ జీవితానికి అలవాటు పడుతుండగా విధి తనని నిర్దాక్షిణ్యంగా శిక్షించి ఆ మాత్రం సుఖాన్ని కూడా దూరం చేసింది. గతాన్ని తల్చుకుంటుంటె కళ్ళు జలపాతాలయ్యాయి. ఆమె కన్నీటికి అర్థం చెప్పుకోలేని లీల 'వస్తానత్తా మా రాణిగారు వెంచేసే టైమయ్యింది, నేను కనిపించకపోతే రాత్రిపూట ఏవిటా షికార్లు అని విరుచుకు పడుతుంది' అంటూనే ఆగకుండా వెళ్ళిపోయిందామె.



'నేనూ అత్తగారి అడుగుజాడల్లో అను సరించాలనుకుంటున్నానా' ఆత్మవిమర్శన చేసుకుంది అన్నపూర్ణ.

'వద్దు వద్దు నీ అత్తగారినే ఆదర్శంగా తీసుకున్నావంటే కథ మామూలే. అత్తగార్లు మారాలి, బాగా మారాలి మేమూ ఒకనాటి కోడళ్ళమేకదా అని కనువిప్పు కలిగితే అందరిలోను, అప్పుడే ఆ అత్తాకోడళ్ళకి అభిమానాలు పుట్టాయి ఒకరిమీద ఒకరికి.

కోడలిమీద అసూయ పెంచుకుని ద్వేషంతో పగసాధించే అత్త ఏనీ బాపుకో లేదు ఆప్యాయత, ఆదరణలో లభించే ఆనందం వేరు, నీ అత్తని నీవు ఎంత ద్వేషించుకునేదానివో ఒక్కసారి ఆలోచించు? అలాగే నీ కోడలూ ద్వేషిస్తే నీకెలా వుంటుంది? అత్తల దృక్పథం మారాలి వాళ్ళూ మనుష్యులే వాళ్ళల్లోనూ మానవత్వం వుందని నిరూపించుకో.

కొడుకు మన మనిషే. కోడలిమీదే అధికారం చూపెంచాలి అనే మూఢాచారం నశిసిపోతే గాని కోడలిగా వచ్చే ఆడపిల్ల సుఖపడలేదు. ఒక యింటివాడైన కొడుకు, అమ్మచాటు బిడ్డలా ఆకు మాటున పిందిలా అణగివుంటే భార్యగా వచ్చే ఆడపిల్ల వ్యక్తిత్వంలేని భర్తని ఎప్పటికీ గౌరవించలేదు. భర్తనుండి ఆదరానురాగాలు లభిస్తాయనే ఆశతోనే పుట్టింటిమీద మమతానుబంధాలను తెంచుకుని వస్తుంది ఆడపిల్ల. అటు ఆ బంధమూ తెంచుకుని ఇటు మెట్టినింటా ఆదరణ లభించపోతే ఎంత కోతగా వుంటుంది?

పెళ్ళి చేసుకున్న అబ్బాయి తన చుట్టూ ఓ వలయం గీచుకుంటాడు దానిలో తన భార్య, తన బిడ్డలు అనే మమతానుబంధాలను పేర్చుకుంటాడు. తనకో యిల్లంటూ ఏర్పడ్డాక ఆడదిగాని మొగవాడుగాని అటువంటి స్వేచ్ఛాపూరిత వాతావరణం సృష్టించుకోకపోతే వాళ్ళ బ్రతుకులకు అర్థాలే వుండవు, ఇదే సృష్టిలోని నిగూఢ రహస్యం 'ఏ అదృశ్యవాణో జ్ఞానబోధ చేసినట్టు అనిపించింది అన్నపూర్ణకు. ఈ కొద్దిరోజుల నుంచి పడే మానసిక వేదన పెనుగాలికి చెదిరిపోయే మేఘశకలాల్లా చెదిరిపోయింది. మబ్బు తెర చాటు తప్పించుకుని ప్రకాశవంతంగా వెలిగే చందమామలా ఆమె అంతరంగము తేలికపడింది.

'అవును అబ్బాయి అడ్డాలనాటి బిడ్డడు కాదుగా వాడింకా నా అదుపు ఆజ్ఞలో పెట్టుకోవడానికి? వాడూ వో యింటి వాడయ్యాడు; వాడికుండే ఆశలు వాడి కుంటాయి. వాటికి నే నెందుకు ప్రతిబంధకాలు కల్పించాలి? ఈ రోజునుంచి నేనేమీ బాధపడను, వాళ్ళ ఆనందాల్లో పాలు పంచుకుంటా నిక' అనుకుంది అన్నపూర్ణ సజలనయనాలతో. కొడుకు, కోడలు రాకకోసం మారిన మనసుతో ఎదురు చూడసాగిందామె. ●